వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 7 ఆగస్టు 2024

# జాతీయ కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కావ్యకు ఘన సన్మానం

## అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు)



జమ్మికుంట ఆగస్టు 6 (వాయిస్ టుడే): గ్లోబల్ చోటా కాన్ కరాటే డూ ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలలో జమ్మికుంట మారుతి నగర్ కు చెందిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య, జమ్మికుంటలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్‌లో 9 వ తరగతి చదువుకుంటూ గత 6 నెలలుగా కరాటే మాస్టర్ జాలీల్ వద్ద ప్రత్యేక శిక్షణ పొంది ఈ నెల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన గౌరవ నారాయణ రెడ్డి మోమోరియల్ మొదటి జాతీయ స్థాయి కరాటే చాంపియన్ ఈ నెల 4 న జరుగగా ఈ పోటీలలో 15 సం. విభాగంలో కటాస్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి బంగారు పతకం సాధించగా మంగళ వారం జమ్మికుంట కు చెందిన అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) బంగారు పతకం కావ్య మేడలో వేసి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ జన్ను కావ్య కరాటే పోటీలలో బంగారం పతకం సాధించడం ఈ ప్రాంతానికే కాకుండా కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని అభివర్ణించారు. అదే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తూ వందలాది మంది విద్యార్థిని, విద్యార్థులను జాతీయ అంతర్జతీయ పోటీలలో ప్రతిభ కనబరిచే విధంగా తయారు చేస్తున్న హుజురాబాద్ కరాటే మాస్టర్: జలీల్ ను ప్రత్యేకంగా శాలువతో సత్కరించి అభినందించారు.

భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో బంగారు పతకాలు సాధించాలని కోరారు. యువతి యువకులు చెడు వ్యసనాలకు దూరం ఉంటూ, కరాటే, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లలో దృష్టి సాధిస్తూ మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహద పడతాయని అన్నారు. చదువుతోపాటు కరాటే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లలో పాల్గొని తమ ప్రాంతానికి గొప్ప పేరు తీసుక రావడమే కాకుండా తమ తల్లిదండ్రులు కలలు కన్న కలలను సాకారం చేయాలని కోరారు.

## జాతీయ చేనేత దినోత్సవం వేడుకకు పద్మశాలి కుల బాంధవులు అందరూ భారీ ఎత్తున కదిలి రావాలి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా 07-08-2024 బుధవారం రోజు యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం యాదగిరిగుట్ట సిల్క్ సొసైటీ సంఘం మరియు యాదగిరిగుట్ట అఖిల భారత పద్మశాలి అన్న సత్రం వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించబడును ర్యాలీ సిల్క్ సొసైటీ సంఘము నుండి యాదగిరిగుట్ట అఖిలభారత పద్మశాలి అన్న సత్రం వరకు నిర్వహించబడును తదుపరి చేనేత కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడును అనంతరం అఖిలభారత పద్మశాలి అన్న సత్రంలో భోజన వసతి ఉండును కావున పద్మశాలి కుల బాంధవులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగయాలని పట్టణ పద్మశాలి సంఘం యాదగిరిగుట్ట సిల్క్ సొసైటీ సంఘం, అఖిల భారత పద్మశాలి అన్న సత్రం యాదగిరిగుట్ట పిలుపునిచ్చారు.



## తల్లిపాలతోనే రోగనిరోధక శక్తి పెరుగుతుంది

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 6: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రామన్న పేట లో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.నవజాత శిశువులకు అందించే తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాల వారో త్సవాల్లో గర్భిణీలకు ,బాలింతలకు సూచించారు.ఈ సంధర్బంగా పలువురు మాట్లాడుతూ ప్రసవించిన గంట లోపే శిశు వుకు ముర్రు పాలు పట్టించాలన్నారు. వీటిలో రోగ నిరోధక శక్తి అత్యధికంగా ఉండి, బాహ్య ప్రపంచం లోకి వచ్చిన చిన్నారులకు వ్యాధులు దరి చేరకుండా అడ్డు కుంటుందన్నారు. పుట్టిన నాటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికా హారం అందజేస్తారని వెల్లడించారు. అలాగే ప్రతి నెల బరువు తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి షబానా, అంగన్వాడి టీచర్ రాధిక, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ అనిత గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 6: బోయినపల్లి మండల కేంద్రము లో విశ్వ బ్రాహ్మణ ఐక్య సంఘం మండల అధ్యక్షులు ఉదారి నరసింహచారీ అధ్వర్యంలో లో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ జయశంకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆరు దశాబ్దాలుగా చెసిన ఆయన కృషి మరువ రానిది అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ బ్రాహ్మణుడు కావటం విశ్వ బ్రాహ్మణు లకే గర్వ కారణం అని కొనియాడారు. కార్యక్ర మం లో మండల ప్రధాన కార్య దర్శి పాలోజి జగదీ శ్వరా చారీ,కోశాధికారి బోగోజి గంగాధర్ చారీ,బోగోజీ భూమయ్య,అక్కపెల్లి శంకరయ్య, మోగులోజి సత్తయ్యా,మొగులోజి రమేష్,ప్రవీణ్,లక్ష్మి రాజం,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

వాయిస్ ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 6: ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ఎంపీడీవో జయశీల అన్నారు. బోయినపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ 90 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశీల తో పాటు పలువురు ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, సూపరిండెంట్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ , సిబ్బంది ఉన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

కరీంనగర్ ఆగష్టు 06(వాయిస్ టుడే )కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రం లోని కమీషనరేట్ పోలీసు కార్యాలయం నందు మంగళవారంనాడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా సీసీఆర్ బి ఏసీపీ విజయ్ కుమార్ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఓ ఏవో మునిరామయ్య, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి లు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రో. కొత్తపల్లి జయశంకర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకోసం కృషి చేయడమే గాక , తెలంగాణ సమాజానికి చైతన్యం కలిగించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ అధికారులతో పాటు, సీపీఓ కు చెందిన మినిస్టీరియల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు నేస్తంతో పంటల సాగుపై రైతులకు అవగాహన

### పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 6: రైతు నేస్తం( శాస్త్ర వేత్తలతో వాతావరణాన్ని, పంట కాలాన్ని అనుసరించి రైతులు తీసుకునే చర్యల గురించి రైతులకు ముఖాముఖీ) అనే కార్యక్రమం కోదురుపాక రైతు వేదిక లో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిమ్మ, బత్తాయి పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల లక్షణాలు, వాటి నివారణ గురించి డాక్టర్ సిహెచ్ రాజా గౌడ్ , ముఖ్య శాస్త్రవేత్త , ఉద్యాన పరిశోధన కేంద్రం, కొండ మల్లేపల్లి లు రైతులకు వివరించారు. సోయాబీన్ పంటను ఆశించే చీడ పీడలు వాటి నివారణ గురించి ప్రాంతీయ పరిశోధన స్థానం , అదిలాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రాజేందర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ , మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈఓలు రవళి, శ్రీదేవి, సాహితీ, అనుష, రైతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి తో పాటు మండల వ్యవసాయ అధికారి ప్రణీతలు మండలం లోని అగ్రోస్ సేవ కేంద్రం, కోదురుపాక,విలసాగర్, బోయినిపల్లి, కోరేం ప్రాథమిక సహకార సంఘాల ను, విలాసాగర్ జీవనాధాత లలో యూరియా, డి ఏ పి నిలవలను తనిఖీ చేశారు.

## హుజురాబాద్ నియోజకవర్గంలోనీ అన్నిప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలి

**ఖాళీగా ఉన్న వైద్యుల నియామకాలను వెంటనే భర్తీ చేయాలి**

**రోగులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కోరిన వొడితల ప్రణవ్**



హుజూరాబాద్ ఆగస్టు 6 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కాలిగా ఉన్న వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని,హాస్పటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ఔషధ మందులు కూడా అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కోరినట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ ఒక ప్రకటనలోతెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానలో రోగులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో దవాఖానాలకు అవసరమయ్యే నిధులను వైద్య,ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి తీసుకొచ్చేల కృషి చేస్తానని తెలిపారు.

## విత్తనోత్పత్తి రైతుల సంఘం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి



జమ్మికుంట ఆగస్టు 6 (వాయిస్ టుడే): మంగళ వారం రోజు జమ్మికుంటలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము మాట్లాడుతూ తేదీ 7-8-2024 బుధవారం రోజున కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట కొత్త వ్యవసాయ మార్కెట్ ఎదురుగా జరగబోయే వితనోత్పత్తి రైతుల సంఘం రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్ హాజరవుతున్నారు. రైతు మిత్రులారా, సోదరి సోదరులారా అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున విత్తన రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జమ్మికుంటలో ఘనంగా ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు




జమ్మికుంట ఆగస్టు 6 (వాయిస్ టుడే): మంగళ వారం రోజు జమ్మికుంట మున్సిపల్ ఆఫీసులో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి. మున్సిపల్ కమిషనర్ అయాజ్, మరియు కౌన్సిలర్లు బొంగుని వీరన్న,సాయిని రమ రవి,ఎలగందుల స్వరూప శ్రీహరి,దేశిని రాధా సదానందం,కుదాడి రాజన్న, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్,ఏఈ వరుణ్, సీనియర్ అసిస్టెంట్ వాణి, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం లాంటివి: కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఆగష్టు 06(వాయిస్ టుడే )కరీంనగర్ మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, తల్లి పిల్లలకు జన్మనివ్వడం అంటే ఆ తల్లి మరో జన్మ ఎత్తినట్టే అని తెలిపారు. ప్రతి తల్లి పిల్లలు జన్మనిచ్చిన 24 గంటల లోపు ఖచ్చితంగా ఆ పిల్లలకి ముర్రు పాలను పట్టించాలని. అలా పట్టించడం వల్ల తల్లి, పిల్లలు ఆరోగ్యంగా వుంటారన్నారు. అదేవిధంగా పిల్లలకు 6 నెలల వరకు తల్లిపాలు అందించాలని, 6 నెలల తరువాత తల్లి పాలతో పాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందించాలని తెలిపారు. మహిళలు వారి ఆరోగ్యం విషయంలో చాల ఓపిక వుంటారని, అదేవిధంగా ప్రతి తల్లి పుట్టబోయే బిడ్డ గురించి%ఎ% టిపాస్ స్కాన్ చేయించుకోవాలని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా వుండాలి అంటే ఆరోగ్యమహిళ క్లినిక్ ను సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పిల్లలు జన్మించిన తరువాత తల్లులు ఐరెన్, క్యాల్షియం టాబ్లెట్లను తప్పకుండా వాడాలని, తప్పకుండా ప్రతిరోజూ 6 లీటర్ల మంచినీళ్ళును తీసుకోవాలని సూచించారు. పిల్లలకి దోమలు కుట్టకుండా తల్లులు అల్ ఔట్ లాంటి వాటిని కాకుండా దోమల తెరలను వాడితే పిల్లలు ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. అనంతరం తల్లి పాలు అప్పుడే పుట్టిన పిల్లలకి ఎంత ముఖ్యమో తెలియ చేసే అవగాహనను, తల్లికీ ఇంటి దగ్గర ఎదురయ్యే సమస్యలు చూపెడుతూ ఆసుపత్రి సిబ్బంది నిర్వహించిన సదస్సును కలెక్టర్ వీక్షించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

### కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న పాడి కౌశిక్ రెడ్డి



హుజూరాబాద్ ఆగస్టు 6 (వాయిస్ టుడే): కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, మరియు కౌన్సిలర్లు అధికారులు. %ుూాజూ% చెర్మన్ కొండల్ రెడ్డి పాల్గొన్నారు



## ఘనంగా ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

దంతాలపల్లి, ఆగస్టు 6 (వాయిస్ టుడే ):- తెలంగాణ సిద్ధాంతకర్త,రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జయశంకర్ సేవలు స్ఫూర్తిదాయకమని పెద్దముప్పారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు.మంగళవారం భౌతిక రసాయన శాస్త్రం స్కూల్ కాంప్లెక్స్ లో డాక్టర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న డాక్టర్ జయశంకర్ సేవలు మరువలేనివని,ఆయన బాటలోనే ఉపాధ్యాయులు నడవాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన జయశంకర్ ను ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.అనంతరం దంతాలపల్లి, తొర్రూరు, పెద్దవంగర ఉపాధ్యాయులతో భౌతిక రసాయన శాస్త్రం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఆర్పిలుగా అనుపమ, వందనలు వ్యవహరించారు